జాతర కార్యనిర్వాహణ కమిటీ ఎన్నిక

తిర్యాణి, ఫిబ్రవరి 3 : మండలం లోని చిన్నఅరటిపల్లి సమీప అటవీప్రాంతంలో కొలువైన శ్రీసమ్మక్క,సారలమ్మ ఆలయ,జాతర కార్యనిర్వాహణ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గేడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మార్నేని తిరుపతి, జుగ్నాక జంగు, ఏదుల మహేశ్, పోచ మల్లు, ప్రధాన కార్యదర్శిగా గుండం రారాజు, కోశాధికారిగా ఏదుల తిరుపతి, సంయుక్త కార్యదర్శులుగా బద్దే మహేందర్, బద్దే వెంకటేశ్, మంగరాజు, ప్రవీణ్, దాసరి శ్రీకాంత్, చేదం ప్రవీణ్, జుగ్నాక రాజు, మడావి యశ్వంత్ మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఈనెల 21 నుంచి 24 తేదీ వరకు శ్రీ సమ్మక్క ,సారక్క జాతర పూజా మహోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ పూజారి బొమ్మగోని సత్తయ్యగౌడ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించనున్నట్లు వారు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

పెంచికల్‌పేట్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న రమేశ్

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కొత్త ఎంపీడీవోగా రమేశ్ బా ధ్యతలు స్వీకరించారు. పెద్దపెల్లి జిల్లా నుంచి కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లాకు కేటాయించగా కలెక్టర్ ఆదేశాలతో పెంచికల్‌పేట్ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడే ఇన్ చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహి స్తున్న గంగా సింగ్ ఎంపీవోగా విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభి వృద్ధికి సిబ్బంది సహకారంతో తన వం తు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రమేశ్‌కు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

వాంకిడి, ఫిబ్రవరి 3 :ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సమ్మె వాల్ పోస్టర్‌లను విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తైనా రైతాంగ కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. భారత్ వెలుగు, అచ్చా దిన్ విశ్వగురు,ఆత్మా నిర్భార్ భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలతో ఏం ఒరగలేదని ఆయన ఆరోపించారు. ఈ నెల 16న సమ్మెలో భాగంగా11న కాగజ్‌గర్ పట్టణంలో,కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులందరూ అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ బహిరంగ సభలో సీఐటీయూ ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబు, రాష్ట్ర కోశాధికారి రాములు, మధు జయలక్ష్మి పాల్గొనున్నట్లు తెలిపారు. సీఐటీయూ మండల నాయకులు రా కేశ్ హమాలీ యూనియన్ నాయకులు ధర్మేందర్, సోమయ్య, జాడే ధర్మ ,మధు, నానాజీ సంతోష్, చందాకర్ శంకర్ ,రూపేశ్ భిక్షపతి మారుతి నగేశ్ పాల్గొన్నారు.



వాంకిడి : వాల్ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

గ్రామాల్లో పాలన పకడ్బందీగా నిర్వహించాలి

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 3 : గ్రామాల్లో పాలన పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పం చాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రటరీ సందీప్ కుమార్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ముందుగా ఎంపీడీవో రమేశ్ ఆధ్వర్యంలో గ్రామాల ప్రత్యేక అధికారులు కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీవో గంగా సింగ్, ఎంఈవో రమేశ్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్,కార్యదర్శులు శాంతయ్య, బాబురావు, శ్రీకాంత్, ఖుసుద్దీన్, రాకేశ్, కిష్టయ్య, చందు, చంద్రయ్య పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

కుష్ఠు వ్యాధిపై గ్రామస్తులకు అవగాహన



బెజ్జూర్: ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది, స్థానికులు

బెజ్జూర్, ఫిబ్రవరి 3: మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామంలో శనివారం ఏఎన్ఎం మేఘన ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శరీరంలో మచ్చలు ఏర్పడి వాటిపై ఎలాంటి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే అవి కుష్ఠు వ్యాధికి సంబంధించి ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు. అలాంటి మచ్చలు ఉన్న వారు ఆసుపత్రిలో వైద్యులను సందర్శించి పరీక్షించుకోవాలని కోరారు. కుష్ఠు వ్యాధి సోకి నట్లయితే సర్కారు దవాఖానల్లో చికిత్స అందించి పూర్తిగా నయం చేయబడుతుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫర్వీన్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, ఏఎన్ఎం సుస్మిత, కార్యదర్శి వైకుంఠం, ఆశా కార్యకర్త ఈశ్వరి, నాయకులు జావీద్ అలీఖాన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేచర్ క్యాంపుతో ప్రకృతి సమతుల్యతపై అవగాహన

- డీఈవో పార్శి అశోక్

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 3: నేచర్ క్యాంపుతో విద్యార్థుల్లో ప్రకృతి సమతుల్యత, ఆవశ్యకతపై అవగాహన కలుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. శనివారం మండల ప్రాథమిక పాఠశాల బ్రాంచ్ స్కూల్‌లో నేషన్ గ్రీన్ కోర్ జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన నేచర్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 8 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నేచర్ క్యాంపు నిర్వహించడంతో విద్యార్థులకు పర్యావరణ స్పృహను కల్గిస్తుందన్నారు. విద్యార్థులు మూడు రోజుల పాటు అడవిలోనే గడపడం వల్ల మొక్కలు, జంతువుల పట్ల అవగాహనతో పాటు సమతుల్యత ఆవశ్యకతను విద్యార్థుల్లో కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జాతీయ హరితదళం రీజినల్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ మాట్లాడుతూ నేచర్ క్యాం పు నిర్వహించడానికి విద్యాశాఖ, అటవీశాఖ అధికారులు ఎంతగానో సహకరించాలని తెలిపారు. విద్యార్థులకు అటవీ సంపదపై అవగాహన పక్షులను పరిశీలించడంతో ప్రకృతిని కాపాడుకునే బాధ్యత తీసుకుని సమాజాన్ని చైతన్యం చేయడంలో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నేచర్ క్యాంపు ఇన్‌చార్జిగా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అబీద్‌అలీ, నోడల్ అధికారి దేవాజీ, ప్రధానోపాధ్యాయులు శ్రీలత, వరలక్ష్మి, అనురాధ, విజయలక్ష్మి, రమాదేవి, నీరజ, కవిత, జయలక్ష్మి, భారతి, లక్ష్మిప్రసన్న, గ్రీన్ టీచర్స్‌గా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో పార్శి అశోక్

వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

తాండూర్, ఫిబ్రవరి 3 : మాదారం టౌన్‌షిప్‌లోని సింగరేణి సేవా సమితి భవనంలో ఉచిత బ్యూటీషియన్, మగ్గం శిక్షణ తరగతులను శనివారం బెల్లంపల్లి ఏరియా సేవా సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎం నళిని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు సింగరేణి సంస్థ వృత్తి శిక్షణ కోర్సులు జూట్ బ్యాగులు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యుటీషియన్, డ్రైవింగ్ శిక్షణ ఇప్పిస్తుందన్నారు. ఎస్వో టూ జీఎం మచ్చగిరి నరేందర్ మాట్లాడుతూ..వృత్తి శిక్షణ కోర్సుల కోసం సింగరేణి సంస్థ లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని వీటిని సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ సేవా సభ్యులు కోమల, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ప్రశాంత్, సేవా సమితి అండ్ కమ్యునికేషన్ కో ఆర్డినేటర్ అంజయ్య, తదితరులున్నారు.

తాండూర్: మాదారం టౌన్‌షిప్‌లో వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్న సేవా సమితి ఉపాధ్యక్షురాలు ఎం నళిని

సందర్శకులకు సౌకర్యాలు కల్పించాలి

తిర్యాణి,ఫిబ్రవరి 3: మండలంలోని మందగూడ పంచాయతీ పరిధిలోని చింతలమాధర జలపాతం వద్ద సందర్శకులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఏకోటూరిజం కమిటీ (ఈటీసీ) చైర్మన్ తుంరం గోపాల్ కలెక్టర్,అటవీశాఖ అధికారులను శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఏటికింత పెరుగుతున్న సందర్శకుల తాకిడికి అనుగుణంగా జలపాతం వద్ద మహిళలకు కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, డ్రెస్ చేంజింగ్‌రూ ంలు జూన్, జూలై మాసాల్లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టి సందర్శకుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. అలాగే ఈ విషయమై సోమవారం కలెక్టర్‌తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి ని కలిసి సమస్యలు విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ జలపాతం వద్ద సందర్శకు ల కోసం ముందస్తుగా పలు రక్షణ చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఓబీసీ సాధనసభలో జిల్లా నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 3: హైదరాబాద్‌లోని నాచారం లో ఓ ప్రైవేటు గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ఆరె కులస్థులకు ఓబీసీ సాధన సభలో జిల్లా ఆరె సంక్షేమ సంఘం నాయకులు, కులస్థులు హాజరయ్యారు. పాల్గొన్న వారిలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాన్‌పల్లి దాదారాం, జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం, ఉపాధ్యక్షుడు కోలే బిక్కజి, ప్రధాన కార్యదర్శి సప్త శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు బోర్కుటే తిరుపతి ఉపాధ్యక్షుడు బొట్టుపెల్లి అన్నారావ్, కార్యదర్శి బొట్టుపెల్లి ప్రశాంత్, కూరట్కార్ రమేశ్ ఆసిఫాబాద్ మండలాధ్యక్షుడు గెడేకార్ సంతోష్, నాయకులు ఎల్ములే మనోహర్, బీజ్జు, వెంకన్న పేంటు నాందేవ్, పిప్రే మహేశ్, తులసీరాం తదితరులు పాల్గొన్నారు

చర్యలు తీసుకోవాలి

రెబ్బెన, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని అంతరాష్ట్ర రహదారికి ఆనుకొని ఉన్న భూమి కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సమీర్‌కు ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం దేవాజీ, మాజీ సర్పంచ్ గంటు మేరలు శనివారం తెలిపారు. దేవులగూడ జాతీయ రహదారి పక్కన సర్వే నంబర్ 342 గంగాపూర్ శివారులో విలువైన ప్రభుత్వభూమి ఉందని, దానిని కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వాటిని అరికట్టాలని కోరారు.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన ఉండాలి

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 3 : ఆర్థిక లావాదేవీలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని నాబార్డు అధికారి రాంరెడ్డి అన్నారు. శనివారం కొలాంగూడ గ్రామంలో నాబార్డు సౌజన్యంతో సహకార బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలని సూచించారు. సహకార బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజన పథకంపై అవగాహన కల్పించారు.

పింఛన్ సవరణకు బొగ్గు మంత్రిత్వ శాఖ హామీ

- 12న జంతర్ మంతర్ వద్ద ఆందోళన వాయిదా
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంచందర్‌రావు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3 : దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని రిటైర్డ్ కార్మికుల పింఛన్ సవరణకు కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు పరిశీలిస్తున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజ్ రాంచందర్‌రావు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఢిల్లీలో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్, బ్రార్, ఆలిండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్, ఢిల్లీ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షుడు బీకే శ్రీ వాత్సవ చర్చలు జరిపారని తెలిపారు. రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంపు, సవరణకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నెల 12న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బొగ్గు గని రిటైర్డ్ కార్మికుల నిరసన, ధర్నా వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. బొగ్గు గని రిటైర్డ్ కార్మికులు నాలుగేళ్లుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కే రోజులు వస్తున్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, ఆలిండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కరించలేదంటే ఆందోళనలు చేపడుతామన్నారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూపెల్లి బాన య్య, ఉపాధ్యక్షుడు బీరయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, సంయుక్త కార్యదర్శి ఎంఎస్ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ చర్చల్లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు

ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి

మాట్లాడుతున్న గురుకుల అడ్మిన్ ప్రత్యేక అధికారి ఏకాంబరం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 3: డిగ్రీలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని గురుకులాల అడ్మిన్ ప్రత్యేక అధికారి ఏకాంబరం అన్నారు. శనివారం స్థానిక గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. పరీక్షల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ డి.శారద, ఏఓ సుజాత, లైబ్రేరియన్ లలిత, పీడీ హారిక, జ్యోతి, శిరీష, చైతన్య, తిరుమల, శారద ఉన్నారు.

రీడింగ్ రూంతో ఆసక్తి పెరుగుతుంది

లేతన్‌గూడ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం రవికుమార్

రెబ్బెన, ఫిబ్రవరి 3: విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రీడింగ్ రూం తో విద్యార్థుల్లో పఠనంపై ఆసక్తి పెరుగుతుందని లేతన్‌గూడ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం దోడ్డిపట్ల రవికుమార్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన రీడింగ్ రూంలో విద్యార్థులతో పఠనా కృత్యాల వల్ల కలిగే ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూం టూ రీడ్ పుస్తకాల్లో బొమ్మలు ఆకర్షణీయంగా ఉండడం వల్ల పిల్లల్లో పఠనాసక్తి పెరుగుతుందన్నారు. పఠన కృత్యాల వల్ల పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడం, క్రియాశీల ఆలోచనలు చేయడం జరుగుతుందన్నారు. రూం టూ రీడ్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సాయికృష్ణ పలువురు ఉన్నారు.

యువత మంచి మార్గంలో నడవాలి

దేవాపూర్‌లో యువకులకు వాలీబాల్ కిట్ అందిస్తున్న ఎస్ఐ విజయ్

కెరమెరి, ఫిబ్రవరి 3 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని కెరమెరి ఎస్ఐ విజయ్ అన్నారు. శనివారం మండలంలోని దేవాపూర్‌లో యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో గంజాయి పెంచడం, వాడడం చేయవద్దని, బాల్యవివాహాలను నిర్మూలించి విద్యపై దృష్టి సారించాలన్నారు. చేన్లలో అక్రమ విద్యుత్ వైర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బోధనోపకరణలో ఉపాధ్యాయుడి ప్రతిభ

ఉపాధ్యాయుడు తిరుపతయ్యను సన్మానిస్తున్న డీఈవో పార్శి అశోక్, ఉపాధ్యాయులు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 3 దక్షిణ భారత స్థాయిలో భోధనోపకరణ విభాగంలో ఉపాధ్యాయుడు మామిడాల తిరుపతయ్య ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతి పొందడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన దక్షిణ భారత స్థాయి రాజ్య బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కాగజ్‌నగర్‌లోని పెట్రోల్ పంప్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మామిడాల తిరుపతయ్యకు బోధనోపకరణాల విభాగంలో దక్షిణ భారత స్థాయిలో తృతీయ బహుమతి లభించిందన్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అబిద్‌అలీ, పెట్రోల్ పంప్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసీ పాత్ర కీలకం



రేకులగూడలో ఎస్ఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రెబ్బెన, ఫిబ్రవరి 3: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) పాత్ర చాలా కీలకమని రేకులగూడ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం కోల మహేశ్ అన్నారు. పాఠశాలలో శనివారం ఎస్ఎంసీ చైర్మన్ , వైస్ చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తక్కలపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ఉన్నారు.

సింగరేణి అధికారికి సన్మానం

సీసీసీ నస్పూర్, జనవరి 3: పదవీ విరమణ పొందుతున్న సింగరేణి జూనియర్ సివిల్ ఇంజినీర్ ఎంఎస్ఆర్‌కే ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. శనివారం సీఎంఓఏఐ శ్రీరాంపూర్ యూనిట్ ఆధ్వర్యంలో సీసీసీ నస్పూర్ ఎల్లందు క్లబ్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, సింగరేణి అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు సన్మానించారు. సీఎంఓఏఐకి ఇటీవల నిర్వహించిన ఎన్నికలకు ముందు శ్రీరాంపూర్‌లో సేవలందించిన అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్, సంయుక్త ప్రధాన కార్యదర్శి రమేశ్‌బాబు, కోశాధికారి దేవేందర్‌రెడ్డిని మర్వాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, అధికారుల సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏవీ రెడ్డి, ప్రతినిధులు చంద్రశేఖర్, మహేశ్, కిరణ్‌కుమార్, భీమన్న, గౌస్‌పాషా, రాము, కోటేశ్వర్‌రావు ఉన్నారు.